
విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ వేణు

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మడికొండ, నవంబర్ 1 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ గుజ్జేటి వేణు సూచించారు. మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తరాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఆయన సైబర్ క్రైంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ డయల్ 100, రహదారి భద్రత, బాల్య వివాహాల నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజాబాబు, దివ్య, హెచ్‌ఎం అరుణ, హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పాల్గొన్నారు.

### నాగారంలో ఉచిత వైద్య శిబిరం


వృద్ధులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

హసన్‌పర్తి, నవంబర్ 1 : తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలందించేందుకు రెడ్‌క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ ఆధ్వర్యంలో మండలంలోని నాగారంలో వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల శిబిరం బుధవారం నిర్వహించారు. అనంతరం వైద్యులు వృద్ధులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి పాపిరెడ్డి, వైస్ చైర్మన్ పీ వెంకటనారాయణగౌడ్, వైద్యులు డాక్టర్ కిషన్, మదన్‌మోహన్, రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్, గంగాధర్, సాగర్, సతీశ్, పవన్ సర్పంచ్ అరుణ్ పాల్గొన్నారు.

### క్షతగాత్రులకు ఎమ్మెల్యే రమేశ్ పరామర్శ


ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రమేశ్

వర్ధన్నపేట, నవంబర్ : మండలంలోని కట్య్రాల గ్రామానికి చెందిన ఆత్మ డైరెక్టర్, పాత్రికేయుడు ముత్యాల సాంబయ్య, ఇల్లంద గ్రామానికి చెందిన గద్దల సురేశ్ వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొందుతుండడంతో వారిని ఎమ్మెల్యే అరూరి రమేశ్ బుధవారం పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరిద్దరు ఆరెపల్లిలోని ఎన్ఎస్ఆర్ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడి సహకారం అందిస్తానని చెప్పాడు. అలాగే మెరుగైన వైద్య సేవలందించాలని ఆసుపత్రి వైద్యులకు ఎమ్మెల్యే రమేశ్ సూచనలు చేశారు. ఆయన వెంట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్యనాయకులు ఉన్నారు.

### పోలీసుల కవాతు

కురవి(సీరోలు), నవంబర్ 1: ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని మరిపెడ సీఐ ఎల్ రాజు అన్నారు. బుధవారం సీరోలులో పోలీసు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీరోలు ఎస్సై రమాదేవి పాల్గొన్నారు.


సీరోలులో కవాతు చేస్తున్న పోలీసులు

# అరూరి లక్ష మెజార్టీతో గెలవడం ఖాయం

**ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు**

వర్ధన్నపేట, నవంబర్ 1: ఎమ్మెల్యే అరూరి రమేశ్ వచ్చే శాసనసభ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని వర్ధన్నపేట మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి అన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని 7,9వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటా వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అంతేకాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ ముద్రించిన కరపత్రాలను ప్రతి ఇంటికీ వెళ్లి అందించడంతో పాటుగా బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్ధన్నపేట పట్టణాన్ని ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. వర్ధన్నపేట పట్టణంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు త్వరలోనే ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో అరూరి రమేశ్‌ను మూడో సారి కూడా భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే వర్ధన్నపేట పట్టణం మరింత ప్రగతి సాధిస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పూజారి రఘు, పులి శ్రీనివాస్, తిరుపతి సురేశ్, నర్సయ్య, రాజశేఖర్, గోదుమల మధు, శ్యాంసుందర్ రెడ్డి, పిన్నింటి వెంకటేశ్వర్‌రావు, యాకయ్య, తిరుపతి సురేశ్, సుధాకర్, బొంత కాంతం పాల్గొన్నారు.


రాయపర్తి: ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు


వర్ధన్నపేట ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**బీఆర్ఎస్ గెలుపు కోరుతూ గులాబీ శ్రేణుల ముమ్మర ప్రచారం..**

రాయపర్తి: మండలంలోని అన్ని గ్రామాల్లో రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థుల గెలుపు కోరుతూ గులాబీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారాలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ్మనాయక్, మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు, జడ్పీటీసీ రంగు కుమార్ సారథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో గడపగడపకు బీఆర్ఎస్ పేరుతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు ఇంటింటా తిరుగుతూ పదేళ్లుగా కేసీఆర్ సారథ్యంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దన్నారు. మండలంలోని వాంకుడోత్ తండా, రాగన్నగూడెం పెర్కవేడు, సన్నూరు, బాలునాయక్‌తండా, మొరిపిరాల గ్రామాల్లో విస్తృత ప్రచారాలు, మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు కే సజ్జన్‌నాయక్, ఆర్ గోవర్ధన్‌రెడ్డి, కంది ప్రభాకర్, బండి కుమార్, బొమ్మెర వీరస్వామి, మందాడి సుదర్శన్‌రెడ్డి, చిన్నాల తారాశ్రీ రాజబాబు, బండి అనూష రాజబాబు, ఆకుల సమ్మయ్య, కుల్లా వెంకన్న, కుందూరు రాంచంద్రారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నలమాస సారయ్య, పయ్యావుల కొమురు మల్లు, గూబ అశోక్‌కుమార్, బొమ్మెర అశోక్‌కుమార్, రాంబాబు, అంర్డెడ్డి యాకూబ్‌రెడ్డి, వేముల రమేశ్, పారుపల్లి సుధాకర్‌రెడ్డి, చేగూరి మల్లేశ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు సిద్ధం చేయాలి

- వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా
- వరంగల్ జిల్లాల డీఈవోలు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

కాశీబుగ్గ, నవంబర్ 1 : ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ పంపిణీ సెంటర్లలో ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులతో సిద్ధం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబరీష్ కిశోర్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయంలో సమావేశమయ్యారు. అనంతరం యార్డులోని వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు, హనుమకొండలోని పశ్చిమ, పరకాల నియోజకవర్గాలకు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను, ఈవీఎంల స్ట్రాంగ్‌రూంల భద్రతను క్షేత్రస్థాయిలో వరంగల్, హనుమకొండ జిల్లాల డీఈవోలు, కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ ఆర్వోలతో కలిసి పరిశీలించి పటిష్టంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. అలాగే వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్‌రూం పంపిణీ కేంద్రాలకు, పంపిణీ కేంద్రాల నుంచి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్‌వన్ వేగా పటిష్టంగా ఉండాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమష్టిగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు ఆర్వోలు సమీక్షించుకోవాలని సూచించారు. కౌంటింగ్ కోసం కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్స్, ప్రవేశం, బయటకు వెళ్లే దారి వేర్వేరుగా బ్యారికేట్లతో ఉండాలని అదే విధంగా ఎన్నికల భద్రత, విద్యుత్, వీవీపీ పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లకు కావాల్సిన నీటి, టాయిలెట్ల సదుపాయం, పార్కింగ్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల ప్రాంతాల్లో భద్రత అత్యంత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఇంకా ఏమైనా అదనపు ఏర్పాట్లు ఉంటే త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూం ముందు చుట్టూ సీసీ కెమెరాలు ఉంచాలని సూచించారు. అగ్నిమాపక యంత్రం అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వోలు జీడబ్ల్యూసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు అశ్విని టానాజీ, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, హనుమకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీసీపీ రవీందర్, ఆర్డీవోలు రమేశ్, శ్రీనివాస్, మామునూర్ ఏసీపీ సతీశ్ బాబు, ఎస్బీ ఏసీపీ ఎల్ రమేశ్, ఎనుమాముల సీఐ ఏ మహేందర్, ఎస్ఐ శ్రీకాంత్, రెవెన్యూ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.


ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీఈటీలు

### రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కురవి(సీరోలు), నవంబర్ 1: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలకు సీరోలు మండలం చింతపల్లి, మోద్గులగూడెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎంలు బానోత్ శంకర్, సత్యనారాయణ వేర్వేరుగా తెలిపారు. ఎంపికైన విద్యార్థులను బుధవారం పాఠశాలలో అభినందించారు. గత నెల 29న మహబూబాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్–13 పోటీల్లో టీ అజయ్, బీ విక్రమ్, డీ మమత, మమత, ఎం దీపిక, డీ అక్షయ, బీ నిత్య ఎం నవ్య, రాసాల పల్లవి, వెంప టి పూజ ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 3న హైదరాబాద్ మియాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పోటీలో పాల్గొంటారని తెలిపారు. పీఈటీలు కమల్ కిశోర్, పిల్లి కాశీనాథ్, విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

### కేసీఆర్ వెంటే మేమంతా..

ఇనుగుర్తి, నవంబర్ 1 : సీఎం కేసీఆర్ వెంటే తామంతా ఉంటామని జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు దేవులపల్లి సునీల్ అన్నారు. మండల కేం ద్రంలో ఆయ న మాట్లాడుతూ రాష్ట్రంలోని దివ్యాంగులకు సీఎం కేసీఆర్ నెల కు రూ.4, 016 పింఛన్ ఇస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. ఆయన రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించి సీఎం కేసీఆర్ రుణం తీర్చుకుంటామన్నారు.